## అంకభూపాలపురం పాఠశాలకు దాతలు అందించిన సహకారం అభినందనీయం



**వలేటివారిపాలెం శిఖర జనసాక్షి**:అంకభూపాలపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు దాతల అందించిన సహకారం అభినంద నీయమని ఎంఈఓలు మాల్యాద్రి,మల్లికార్జున అన్నారు.గురువారం అంకభూపాలపురం గ్రామానికి చెందిన పేరుబోయిన వెంకటరత్నం తన కుమారుడు విష్ణువర్ధన్ జ్ఞాపకార్థం 50వేల రూపాయల విలువ కలిగిన మెయిన్ గేట్ ఏర్పాటు చేశారు.అలాగే మరొక దాత పెగడ యానదయ్య,కొండమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు పాఠశాలకు 25 వేల రూపాయలు విలువ కలిగిన మినీ ఆర్వో ప్లాంటును స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బహుకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు పి.మాల్యాద్రిరెడ్డి,మల్లికార్జున హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్చి పాఠశాలల బలోపేతానికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.యల్లమంద,పాఠశాల ఉపాధ్యాయులు మధుబాబు,కె.ప్రసాదు,శ్రీనివాసులు,వెంకట్రావు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బడేవారిపాలెం పాఠశాలకు కుర్చీలు బహుకరణ



**వలేటివారిపాలెం శిఖరజినసాక్షి**:మండలంలోని బడేవారిపాలెం మండల పరిషత్ ప్రాదమిక పాఠశాల వార్షికోత్సవం వేడుకలు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలేటిమాలకొండయ్య అధ్యక్షన ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్ధినీ,విద్యార్దులు ప్రదర్శించిన డ్యాన్సలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా దివంగత తుళ్లూరి పెద కొండయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు,పూర్వ విద్యార్థి తుళ్లూరి తిరుపతి (విఆర్ఏ),కుటుంబసభ్యులు పాఠశాలకు 6కుర్చీలు బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాలకు కుర్చీలు బహుకరించిన తిరుపతిని,కుటుంబ సభ్యులకు ప్రధానోపాద్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ట్రాక్టర్‌ను ఢీకొని మోటార్ సైక్లిస్ట్ మృతి

**గుడ్లూరు శిఖరజినసాక్షి**:ట్రాక్టర్‌ను వెనుక నుంచి మోటార్ సైకిల్ ఢీకొనడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జాతీయ రహదారిపై శాంతినగర్ వద్ద బుధవారం రాత్రి జరిగింది.వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా జలదంకి గ్రామానికి చెందిన పులివర్తి సుధాకర్ అనే రైతు మండలంలోని చెమిడిది పాడు గ్రామంలో ఉన్న తన పొలం వద్దకు వచ్చి పనులు ముగించుకొని తన బైక్ పై బుధవారం రాత్రి జలదంకి గ్రామానికి వెళుతున్నాడు.శాంతినగర్ వద్దకు వెళ్లేసరికి ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను డ్రైవర్ ఒకసారిగా నిలిపివేయడంతో బైకు ట్రాక్టర్‌ను వెనకవైపు ఢీ కొట్టింది.దీంతో సుధాకర్ రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ సుధాకర్ (60) మృతి చెందాడు.సుధాకర్ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు.

# సోలార్ ప్రాజెక్ట్‌కి భూములు ఇచ్చిన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అందేలా చూస్తాం






**ఉలవపాడు శిఖర జినసాక్షి**:సోలార్ ప్రాజెక్ట్‌కి భూములు ఇచ్చిన ప్రతి ఒక్కగిరిజన కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు తప్పకుండా అందేలా చూస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి హామీ ఇచ్చారు.గురువారం ఉలవపాడు మండలం మర్రిచెట్టు సంఘం,ఆకుతోట సంఘం గ్రామాలలో ఆయన పర్యటించి గిరిజనుల నుండి సమస్యలు విని,అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మర్రిచెట్టు సంఘం గిరిజన ప్రజలు గత 40సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నారని,వారికి ఇప్పటికీ ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని,వర్షాలు పడితే ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కనీసం స్మశాన వాటిక కూడా లేదని ఎవరన్న చనిపోతే అప్పుడు వారు పడే బాధ వర్ణాతీతం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు కూడా ఇచ్చామని, పరిహారం,నివాసం తోపాటు ఉపాధి కూడా కల్పించాలని వారు కోరారని అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యత ప్రకారం అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులని ఆదేశించారు.ఆకుతోట సంఘం గ్రామాలలో కూడా గిరిజన సమస్యలు విన్నారు. వారు కూడా స్మశాన వాటిక,సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చారు,ఆధార్ కార్డులు లేకపోవటం వంటి సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత ప్రకారం అన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ రోజు వచ్చిన అర్జీలు,విన్న సమస్యలు పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించేలా చూస్తామని,కానీ పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు,కాకిలక్ష్మి,పి.వెంకటప్ప,డిప్యూటీ డైరెక్టర్ కట్టా సాంబయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి తదితర అధికారులు,గిరిజన జాతుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# షెడ్యూలు తెగల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి




**ఒంగోలు శిఖరజినసాక్షి**:షెడ్యూలు తెగల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోల్ల బొజ్జి రెడ్డి పేర్కొన్నారు.ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోల్ల బొజ్జి రెడ్డి,జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు,కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప,కాకిలక్ష్మి,కె. మల్లేశ్వరరావు,కమిషన్ కార్యదర్శి కె.సాంబయ్యలతో కలసి జిల్లాలోని అన్నీ శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలో షెడ్యూలు తెగల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, వారి సమస్యల పరిష్కార పురోగతి,రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. సమాజంలో పూర్తిగా వెనుకబడిన షెడ్యులు తెగల అభ్యున్నతికి,వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,ఆ సంక్షేమ, అభి వృద్ధి ఫలాలు వారికి అందేలా సంబందిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు.అంతే కాకుండా ఎస్టీ వర్గాల నుండి వచ్చే ఫిర్యాదులను సాను భూతితో స్వీకరించడంతో పాటు వారి సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు నిబంధనల మేరకు వారికి రావాల్సిన నష్టపరిహారం సత్వరం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దళితులకు భూమి,ఆర్థిక లేదా సామాజిక పరంగా ఏ సమస్య ఎదురైనా అది అట్రాసిటీ కిందకే వస్తుంది.వారికి రక్షణగా ఎస్టీ కమిషన్ ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఎస్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు కచ్చితంగా వారికే అమలయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.అదేవిధంగా ఎస్టీల పెండింగ్ సమస్యల గురించి వివరిస్తూ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇటీవలే ఒంగోలు నగరంలోని నక్కలోళ్ళ నివేసన స్థలాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు వారికి ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు మాట్లాడుతూ జిల్లాలో ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌కి సంబంధించి నమోదైన కేసుల వివరాలు,పోలీస్ శాఖనుంచి తీసుకున్న చర్యలు వివరిస్తూ ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలపై దాడులు జరిగితే పోలీసు శాఖ వెంటనే స్పందించి సత్వరం వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.ఈ సమవేశంలో వివిధ ఎస్టీ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను ఎస్టీ కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకురాగా,ఛైర్మన్ స్పందిస్తూ,ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అనంతరం వివిధ ఎస్టీ సంఘాలు,ఎస్టీ ప్రజల నుండి కమిషన్ ఛైర్మన్‌కు ఆర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, అద్దంకి ఆర్‌డీఓ లక్ష్మి ప్రసన్న, జాన్సన్,వివిధ శాఖల జిల్లాఅధికారులు,ఎస్టీసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వెబినార్ పుస్తకం ఆవిష్కరణ

**కందుకూరు శిఖరజినసాక్షి**:కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో గురువారం అంతర్జాతీయ పుస్తక దినోత్సవం, ప్రఖ్యాత ఆంగ్ల నాటక రచయిత విలియం షేక్స్పియర్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ప్రఖ్యాచ రచయిత జన్మదినోత్సవాన్ని ప్రపంచ పుస్తక దినోత్సవంగా, ఆంగ్ల భాషా దినోత్సవంగా జరుపుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ తెలియజేశారు.పుస్తకాల్ని అధ్యయనం చేయడం, అందులోని విషయాన్ని ఆకలింపు చేసుకోవడం ద్వారా ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చుని,ప్రపంచాన్ని శోధించవచ్చుని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా పుస్తక పఠనాన్ని తమ జీవనశైలిగా మార్చుకోవాలని ఉద్బోధించారు.తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ కే.సుజాత మాట్లాడుతూ పుస్తక పఠనం మనల్ని నూతన ప్రపంచంలోకి తీసుకువెళుతుందని, పుస్తక పఠనం ద్వారా సమాజాన్ని అర్థం చేసుకొని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ఆంగ్లశాఖ అధ్యాపకులు డాక్టర్ పి.రాజగోపాల్ మాట్లాడుతూ షేక్స్పియర్ సార్వజనీన రచయిత అని,అతని నాటకాల్లోని అంశాలు,ఇతివృత్తాలు నేటి సమాజానికి కూడా ఎంతో సందేశాన్ని ఇస్తాయని తెలియజేశారు.కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కె.నరేష్ రాజా మాట్లాడుతూ మనం కదలకుండా ప్రపంచం మొత్తాన్ని చుట్టి రావడానికి అవకాశం కల్పించే గొప్ప ఆయుధమే పుస్తకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్.తిరుపతిస్వామి,



అధ్యాపకులు డాక్టర్ ఎన్వీ శ్రీహరి,డాక్టర్ డి.రామాంజనేయులు,డాక్టర్ జె. హనుమంతరావు,ఎం.లూథర్,సిహెచ్.అలేఖ్య పాల్గొన్నారు. కళాశాలలో బీఏ స్పెషల్ ఇంగ్లీష్ చదివి, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ పూర్తి చేసిన కళాశాల విద్యార్థిని ఎస్కే. షర్ఫున్నీసా మాట్లాడుతూ పుస్తక పఠనం మన యొక్క ప్రపంచాన్ని విస్తృత పరుస్తుందని, ఈ కళాశాలలో అలవాటైన పుస్తక పఠనం ద్వారానే తాను ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నానని తెలిపారు.ప్రస్తుత విద్యార్థులు కూడా అధ్యాపకులు చెప్పే విషయాన్ని శ్రద్ధగా విని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా, గత డిసెంబర్లో నిర్వహించిన అంతర్జాతీయ వెబినార్‌కు సంబంధించిన వ్యాసాలతో కూడిన పుస్తకాన్ని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్, సిబ్బంది ఆవిష్కరించడంజరిగింది.కళాశాల తెలుగు,రాజనీతి శాస్త్రం, ఆయన అభినందించారు.

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL),PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1, BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com